JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజ్‌గిరి । సోమవారం 16-11-2026

Medchal - Malkajgiri । Monday 16-11-2026

Follow: jayabherinews

సంపుటి : 03 । సంచిక : 166

పేజీలు : 8 । వెల : 5

Vol. 03 । Issue 166 । Pages : 8 । ₹: 5



ఉరిశిక్ష రద్దుకు భారత్ నో..

నేరగాళ్ల పై కఠిన వైఖరే!



2 లో

ఎర్రజెండాల హోరు..

నినాదాల జోరు..



3 లో

యాదగిరి గుట్టలో

కార్తిక శోభ..



5 లో



2 లో

తెలంగాణ ప్రాజెక్టులకు ఢిల్లీ గేట్లు తెరుచుకుంటాయా?

పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షమెప్పుడు?

- ప్రధాని మోదీతో సీఎం రేవంత్ కీలక భేటీ.. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం సహకారం కోరిన సీఎం
- తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి
- పెండింగ్ అనుమతులు వెంటనే మంజూరు చేయాలని అభ్యర్థన
- సాస్కి కింద అదనంగా రూ.5 వేల కోట్ల నిధులు ఇవ్వాలని వినతి
- సమ్మక్క సాగర్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్ఓసీ ఇప్పించాలని కోరిన రేవంత్

జయభేరి, న్యూఢిల్లీ:

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రం సహకారం కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు, అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారం, కేంద్ర నిధుల మంజూరుపై ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును +152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రధాని మోదీని సీఎం కోరారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే ప్రాంతాలకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు భూర్భయితే వెనుకబడిన, గిరిజన ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా సాగు, తాగునీరు అందించే అవకాశం ఉంటుందని వివరించారు. పాలమూరురంగారెడ్డి, సీతమ్మ సాగర్, డిండి ఎత్తిపోతల పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఖర్చు చేసినప్పటికీ పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

తుఫాన్ దెబ్బ.. ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం!

తుఫాన్ దెబ్బకు ఏపీ విలవిల..

- కేంద్రం తక్షణ సాయం కోరిన చంద్రబాబు!
- రూ.2,484 కోట్లకు పైగా నష్టం.. వెంటనే నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి
- భవిష్యత్తులో తుఫాన్లను తట్టుకునేలా శాశ్వత మౌలిక వసతులు నిర్మించాలి
- చంద్రబాబుకు మోదీ భరోసా.. ఏపీకి భారీ సాయం వస్తుందా?



2 లో

జయభేరి, విజయవాడ, నవంబరు 15 :

ఆంధ్రప్రదేశ్‌ను మురను తుఫాన్ అతలాకుతలం చేసింది. భారీ వర్షాలు, వరదలతో పంట పొలాలు, రహదారులు, సాగునీటి వనరులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రానికి సుమారు రూ.2,484.43 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రం నుంచి తక్షణ ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తుఫాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం రాష్ట్రంలో పర్యటించింది. రెండు బృందాలుగా విడిపోయి బాపట్ల, పల్నాడు, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించింది. సుమారు 60 ప్రాంతాల్లో పర్యటించి పంట పొలాలు, కాలువలు, రహదారులు, ఇళ్లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసింది. కేంద్ర బృందంతో సమావేశమైన చంద్రబాబు.. ఎల్‌నినో ప్రభావానికి తోడు ఒకేసారి రెండు తుఫాన్లు రావడం రాష్ట్రానికి తీవ్ర నష్టాన్ని కలిగించిందని వివరించారు.



4 లో

పేదల పట్టాలు మింగారు.. ఇప్పుడు కాలనీలనే మింగేస్తారా?

ఇంకో 30 ఏళ్లయినా అధికారంలోకి రారు

- మీకు అధికారం కావాలంటే వెంటనే విదేశీ పర్యటనలను ఆపేసి గ్రామాల్లో పర్యటించండి
- రాహుల్ గాంధీ.. భారత వ్యతిరేక అభిప్రాయాలను వ్యక్తం చేశారని అమిత్ షా ఆగ్రహం
- రాహుల్ గాంధీపై అమిత్ షా సంచలనం



2 లో

జయభేరి, న్యూఢిల్లీ:

కాంగ్రెస్ అగ్రనేత, లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ లక్ష్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను ఉద్దేశిస్తూ అమిత్ షా తీవ్ర విమర్శలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ పరువును రాహుల్ గాంధీ తీస్తున్నారని మండిపడ్డారు. విదేశాల్లో భారత గౌరవాన్ని కించపరిస్తే కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత జనాదరణ కలిగిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని.. ఆయన గౌరవాన్ని తగ్గించేలా రాహుల్ గాంధీ ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు.

పేద మహిళలే టార్గెట్..

- వెలుగుచూసిన అంతర్రాష్ట్ర అక్రమ అండాల సేకరణ వ్యవహారం.. హాస్టల్లే అడ్డాలు!
- బేగం పేట హాస్టల్‌పై దాడితో బయటపడిన విస్తుపోయే నిజాలు
- హార్మోన్ ఇంజెక్షన్లు, మందులు, వైద్య వ్యర్థాలు స్వాధీనం
- ఐవీఎఫ్ కేంద్రాలు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై అధికారుల దర్యాప్తు



2 లో

జయభేరి, హైదరాబాద్:

సంతాన సాఫల్యం కోసం ఐవీఎఫ్ చికిత్సను ఆశ్రయించే దంపతులకు ఇది ఆందోళన కలిగించే పరిణామం. ఒకవైపు పిల్లలు లేని దంపతులకు సంతాన భాగ్యం కల్పించే వైద్య విధానం.. మరోవైపు ఆ వైద్య ప్రక్రియను అడ్డుపెట్టుకుని అర్థికంగా బలహీన మైన మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నారనే ఆరోపణలు! హైదరాబాద్‌లో వెలుగుచూసిన అక్రమ అండాల సేకరణ వ్యవహారం ఒప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది.



2 లో